RNI No - APTEL/2022/81596

# జనోదయ

కరీంనగర్ బుధవారం 25.03.2026 సంపుటి : 03 సంచిక : 109 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Wednesday 25.03.2026 Volume: 03 Issue 109 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

### నిజమైన కాంగ్రెస్ వాదులకు

# అన్యాయం

### జీవన్‌రెడ్డి బాటలో ఇంకెందరు?



05లో..

ఫిరాయింపుదార్లకే పట్టం..వేం నరేందర్ రెడ్డి ఏం చేసిండని రాజ్యసభ సభ్యత్వం

### క్రైస్తవ మతాన్ని స్వీకరించిన ఎస్సీలకు

# ఆ హెూదా దక్కదు

- హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులు
- ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదు
- దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే
- సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడి

కులం హోదా అంశంలో మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదని కోర్టు పేర్కొన్నది. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారికి షెడ్యూల్ కులాల హోదా దక్కదని కోర్టు స్పష్టం చేసింది. అంటే ఓ దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని సుప్రీం పేర్కొన్నది.



02లో..

### పశ్చిమాసియాలో పరిణామాలపై

## మోదీ అధ్యక్షతన నేడు అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో తలెత్తిన పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం నేడు(బుధవారం) అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించనున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సైతం హాజరయ్యే అవకాశం ఉంది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరుకోవడం, ఆ ప్రభావం భారత్‌లో చమురు, గ్యాస్ పంపిణీపై పడుతుండటంపై పార్లమెంటులో సమగ్ర చర్చ జరగాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రభావంతో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రధానమంత్రి సోమ, మంగళవారం ఉభయసభల్లోనూ మాట్లాడారు. దీనికి ముందు విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్ర హర్దీప్ పురి సైతం లోక్‌సభ, రాజ్యసభలో ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో చర్చకు మారుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు.పశ్చిమాసియాలో ఘర్షణల ప్రభావం ప్రపంచ దేశాలపై పడిందని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజల జీవితాలపై యుద్ధం ప్రభావం చూపుతోందన్నారు. భారత్ సైతం అసాధారణ సవాళ్లు



ఎదుర్కొంటోందని, యుద్ధ ప్రభావం దీర్ఘకాలం కొనసాగే పరిస్థితి కనిపిస్తోందని చెప్పారు. కరోనా సమయంలో ఇలాంటి సవాళ్లనే ఎదుర్కొన్నామని, ఇప్పుడు మళ్లీ అదే తరహా సవాళ్లను దేశ ప్రజలంతా కలిసి కట్టుగా ఎదుర్కోవాలని కోరారు. ఉద్రిక్తతలు తగ్గించడం, హోర్ముజ్ జలసంధిని తెరిపించడం ప్రభుత్వం ముందున్న లక్ష్యమని, చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలని భారత్ కాంక్షిస్తోందని చెప్పారు.



# దక్షిణాదిపై వివక్ష

- దక్షిణాది అవసరం లేని కేంద్ర పాలన దిశగా కుట్ర
- ఉత్తరాది కోసమే లోక్‌సభ నియోజకవర్గాల పెంపు
- బీజేపీలోనూ దక్షిణాది వివక్షే.. సొంత నేతలకే అవమానం
- హోంశాఖ వంటి పదవులు దక్షిణాదికి ఎందుకివ్వరు?
- వెంకయ్య నాయుడిని రాష్ట్రపతిని ఎందుకు చేయలేదు?
- ఢిల్లీలో జరిగిన చర్చా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, మార్చి 24 :** కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉద్దేశపూర్వకంగానే అంతరాన్ని పెంచుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రం ప్రతిపాదించిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాది రాష్ట్రాల ఉనికిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచితే అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. దీనిపై ఉమ్మడి పోరాటానికి దక్షిణాది రాష్ట్రాల సిద్ధంకా వాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 50శాతం సీట్ల పెంపు వెనుక భారీ రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీగా సీట్లు పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల మద్దతు ఏమాత్రం అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగేలా బీజేపీ వ్యూహరచన చేస్తోందని పేర్కొన్నారు. దీనితో జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతల ప్రాతినిధ్యం, ప్రభావం నామమాత్రంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న నిష్పత్తి ప్రకారమే సీట్ల పెంపు జరగాలే తప్ప, దక్షిణాదిని శిక్షించేలా ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలను బీజేపీ ఉద్దేశపూర్వకంగానే పక్కన పెడుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "సీనియర్ నేత వెంకయ్యనాయుడిని ఢిల్లీ నుంచి ఎందుకు ఖాళీ చేయించారు? ఆయనను ఎందుకు రాష్ట్రపతి చేయలేదు? మొదటి నుంచీ పార్టీలో ఉన్న దక్షిణాది నేతలకు కేంద్ర హోం శాఖ వంటి కీలక పదవులు ఎందుకు ఇవ్వడం లేదు?" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ హయాంలో టాప్-10 పదవుల్లో దక్షిణాది వారికి చోటు దక్కలేదని, ఇది రాజకీయ వివక్షకు నిదర్శనం కాదా? అని నిలదీశారు.తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని రేవంత్ విమర్శించారు. మోదీ దేశానికి ప్రధానిలా కాకుండా కేవలం గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్త మెచ్చుకుంటారని.. హైదరాబాద్‌లో మూసీ ప్రాజెక్టు చేపడుతుంటే అడ్డుకుంటుండటం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, సురేశ్ షెట్కార్, రఘువీర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నేత రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పీజీ మెడికల్ సీట్లపై

# సుప్రీంకోర్టు షాక్

- కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదు
- స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం
- ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్
- ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదు
- కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుంది
- ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుంది
- ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమే
- ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయి

02లో..



తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

### ప్రధానమంత్రి మోదీకి

# ట్రంప్ ఫోన్

### పశ్చిమాసియా పరిస్థితులపై చర్చించాం: మోదీ



02లో..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.

### రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో

# జీవన ప్రమాణాలను ఎంపొందించుకోవాలి

**పీజేటీయూ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం.యాకాద్రి**

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 24:**

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను కొనసాగించి అత్యధిక ఉత్పత్తులను సాధించి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని పీజేటీయూ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం. యాకాద్రి అన్నారు. మంగళవారం బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం అత్యంత ప్రధానమైనదిగా మారిందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు తెలుసుకొని ముందుకు సాగాలని సూచించారు. పత్తి సాగు, పచ్చి ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు. హెచ్ డి పి ఎస్ పత్తి సాగు విధానాలు, సమగ్ర కీటక నియంత్రణ పద్ధతులు, యాసంగి వరిలో చలిని ఎదుర్కొనే నిర్వహణ విధానాలు, వరి రకాల పై అవగాహన కల్పించారు. ఏ డి ఆర్ డాక్టర్ హరీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ యాసంగి సీజన్ కు అనుకూలమైన శనగ, నువ్వులు వంటి పంటలపై రైతులుకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త శ్రీధర్ చౌహాన్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన శనగ,నువ్వులు, ఆవాలు సాగుపై సూచనలు ఇచ్చారు. కిసాన్ మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలతోపాటు మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ ప్రాంతాల నుండి నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ప్రధాన శాస్త్రవేత్తలు రాంగోపాల్ వర్మ, శ్రీధర్ చౌహాన్, వీరన్న, డాక్టర్ బి . శ్రీనివాస్, బెల్లంపల్లి ఏడిఏ రాజ నరేందర్, వ్యవసాయాధికారి సుద్దాల ప్రేమ్ కు




మార్, భారత్ అగ్రి కన్సల్టెన్సీ సీఈవో వెంకటేష్, విద్యార్థులు బాలాజీ కెరిమేరి, రగోత్తం రెడ్డి, శంకర్, రఘు పటేల్ తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

### రాపనపల్లిలో

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**జనోదయ : చెన్నూరు ఆర్సీ**

రాపనపల్లి గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చెన్నూర్ ఎమ్మెల్యే కార్మిక ఉపాధి మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి సహకారంతో సీఎం రిలీఫ్ నిధి చెక్కు (17000) రూపాయలను కాంగ్రెస్ నాయకులు గుర్రం రాజన్న ఆధ్వర్యంలో లబ్ధిదారుడు అట్టెల లక్ష్మణ్‌కు అందజేశారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రజా ప్రభుత్వం అందజేస్తున్న సహాయానికి లబ్ధిదారుడు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్య క్తం చేస్తూ ముఖ్యమంత్రిక,మంత్రి వివేక్ వెంకట్ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

### క్రైస్తవ మతాన్ని స్వీకరించిన ఎస్సీలకు

# ఆ హెూదా దక్కదు

- హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులు
- ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదు
- దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే
- సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడి

**కులం హోదా అంశంలో మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదని కోర్టు పేర్కొన్నది. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారికి షెడ్యూల్ కులాల హోదా దక్కదని కోర్టు స్పష్టం చేసింది. అంటే ఓ దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని సుప్రీం పేర్కొన్నది.**



**న్యూఢిల్లీ:** కులం హోదా అంశంలో మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదని కోర్టు పేర్కొన్నది. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారికి షెడ్యూల్ కులాల హోదా దక్కదని కోర్టు స్పష్టం చేసింది. అంటే ఓ దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని సుప్రీం పేర్కొన్నది. జస్టిస్ పీకే మిశ్రా, మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఆ ఆదేశాలు ఇచ్చింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు కాకుండా మరో మతానికి మారితే , వారు ఎస్సీ హోదాను కోల్పోతారని కోర్టు చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పాస్టర్ చిందాడ ఆనంద్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి ఈ ఆదేశా లు ఇచ్చింది. మే 2025లో ఏపీ హైకోర్టు ఈ కేసులో తీర్పును వెలువరించింది. అక్కాల రామిరెడ్డి అనే వ్యక్తి నుంచి కుల వివక్షణ ఆరోపణలు ఎదుర్కొన్నట్లు ఆనంద్ తన పిటీషన్‌లో పేర్కొన్నాడు. ఎస్సీ-ఎస్టీ చట్టం కింద ఆ పాస్టర్ ఫిర్యాదు నమోదు చేశాడు. అతని ఫిర్యాదు ప్రకారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ రామిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆనంద్ అనే వ్యక్తి క్రైస్తవ మతాన్ని స్వీకరించడం వల్ల ఎస్సీ హోదాను కోల్పోయాడని, అందుకే ఆ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తున్నట్లు జస్టిస్ ఎన్ హరినాథ్ తన తీర్పులో పేర్కొన్నారు. క్రైస్తవాన్ని ప్రచారం చేస్తున్న దళిత వ్యక్తి.. ఎస్సీ-ఎస్టీ చట్టం కింద న్యాయం పొందలేడని కోర్టు చెప్పింది.క్రైస్తవ మతానికి మారడం వల్ల ఆనంద్ వద్ద ఉన్న ఎస్సీ సర్టిఫికేట్ పనికిరాదు అని కోర్టు తెలిపింది. దీంతో హైకోర్టు తీర్పును తప్పుపడుతూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అయితే హైకోర్టు తీర్పును సమర్థిస్తూ మంగళవారం సుప్రీం తీర్పును ఇచ్చింది.

# లోక్‌సభ సీట్ల పెంపు..

**543 ఎంపీ సీట్లు 2029లో 816 సీట్లుగా**

**సవరణ బిల్లు త్వరలోనే పార్లమెంట్‌లోకి ప్రవేశం**

**ఢిల్లీ:** త్వరలో అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను, అలాగే పార్లమెంట్ స్థానాలను కేంద్రం పెంచబోతున్న సంగతి తెలిసిందే. అటు అసెంబ్లీలలో, ఇటు పార్లమెంట్‌లో 50 శాతం సీట్లను కేంద్రం పెంచబోతుంది. అలాగే, 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ కోటాను కూడా అమలు చేయనున్నారు. ఇక ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 ఎంపీ సీట్లు 816 సీట్లుగా మారుతాయి. తెలంగాణ అసెంబ్లీకి సంబంధించి 119 స్థానాలుండగా, ఈ సంఖ్య 2029లో 179కి చేరుతుంది.అలాగే తెలంగాణలో ప్రస్తుతం 17 ఎంపీ స్థానాలుండగా, వీటి సంఖ్య 26కు చేరనుంది. ఎంపీ సీట్లకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఎన్ని స్థానాలు దక్కుతాయో చూద్దాం. యూపీలో ప్రస్తుతం ఉన్న 80 ఎంపీ సీట్లు 120కి, మహారాష్ట్రలో 48 నుంచి 72కు, పశ్చిమ బెంగాల్‌లో 42 నుంచి 63కు, బిహార్‌లో 40 నుంచి 60కి, మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 44కు, రాజస్థాన్‌లో 25 నుంచి 38కి, గుజరాత్‌లో 26 నుంచి 39కి, ఒడిశాలో 21 నుంచి 32కి, ఝార్ఖండ్‌లో 14 నుంచి 21కి, అసోంలో 14 నుంచి 21కి, పంజాబ్‌లో 14 నుంచి 21కి, ఛత్తీస్‌గఢ్‌లో 11 నుంచి 17కు, హరియాణాలో 10 నుంచి 15కు, ఢిల్లీలో 7 నుంచి 11కు, జమ్మూ-కాశ్మీర్‌లో 5 నుంచి 8కి, ఉత్తరాఖండ్‌లో 5 నుంచి 8కి సీట్లు, హిమాచల్ ప్రదేశ్‌లో 4 నుంచి 6కు, గోవాలో 2 నుంచి 3 సీట్లకు పెరగనుండగా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరం, మణిపూర్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు అన్నింట్లో రెండేసి సీట్లుండగా, ఇప్పుడు 3 సీట్లు అవుతాయి. అంటే కేంద్ర పాలిత ప్రాంతాలు, చిన్న రాష్ట్రాల్లో ఇప్పటి దాకా 20 ఎంపీ సీట్లుండగా, ఇకపై 30 సీట్లు అవుతాయి.ఇక దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 సీట్లుండగా 59కి, కర్ణాటకలో 28 సీట్లుండగా 42కు, ఏపీలో 25 సీట్ల నుంచి 38కి, కేరళలో 20 నుంచి 30కి పెరుగుతాయి. అలాగే నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు కూడా వర్తిస్తాయి. ఇప్పటివరకు లోక్‌సభలో 84 ఎస్సీ రిజర్వుడ్ సీట్లుండగా వీటి సంఖ్య 126కు పెరగనుంది. అలాగే, 47 ఎస్టీ సీట్లుండగా, 70 సీట్లకు పెరగనుంది. 2011 నాటి జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుని సీట్ల సంఖ్యను కేంద్రం పెంచబోతుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లును కేంద్ర త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశబెట్టబోతుంది.

# ప్రధానమంత్రి మోదీకి ట్రంప్ ఫోన్

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడే ప్రధాని మోదీతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరంతో పాటు పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉభయులూ చర్చించారు' అని సెర్గియో గోర్ ఆ ప్రకటనలో తెలిపారు.ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజులపాటు దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేశారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే అమెరికాతో చర్చలను ఇరాన్ కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

**పశ్చిమాసియా పరిస్థితులపై చర్చించాం : మోదీ**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.



### పీజీ మెడికల్ సీట్లపై

# సుప్రీంకోర్టు షాక్

**కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదు**

**స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం**

**ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్**

**ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదు**

**కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుంది**

**ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుంది**

**ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమే**

**ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయి**

**హైదరాబాద్, మార్చి 24 :** తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో మిగిలిపోయిన పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ గడువును పొడిగించాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ పీఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. నేషనల్ మెడికల్ కమిషన్ వాదనలతో ఏకీభవిస్తూ కోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించామని, ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుందని, ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.ఈ కేసులో ఎన్ఎంసీ తన నివేదికను సమర్పిస్తూ కౌన్సెలింగ్ పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది. మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశించిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమ ని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీటు వస్తుందని ఆశపడిన వందలాది మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి అవకాశం కోల్పోయారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# ప్రభుత్వ పాఠశాలల బాలికలకు
# సానిటరీ ప్యాడ్స్ పంపిణీ

వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ)





రోటరీక్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ డిస్ట్రిక్ 3150 ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్బిఐ బ్యాంకు సిఎస్ఆర్ ఫండ్స్ సౌజన్యముతో ,రోటరీ క్లబ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల బాలికలకు 7, 8, 9, 10 తరగతుల బాలికలకు పునర్ వినియోగ సానిటరీ ప్యాడ్స్ 60 వేల మంది బాలికలను 1200 స్కూల్స్ ఎంచుకొని ఐదు జిల్లాల వారీగా వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, హైదరాబాద్ లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలికలకు సానిటరీ ప్యాడ్స్ విభజించి దాదాపుగా మూడున్నర కోట్లతో నిర్వ హించడం ఈనెల 31తో ముగుస్తుందని తెలిపారు. చింతల్ ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో 52 మందికి ఖిలా వరంగల్ మధ్య కోటలోని ప్రభుత్వ పాఠశాలలో 62 మంది బాలికలకు మరియు ప్రభుత్వ పాఠశాల కరీమా బాదులో 223 మంది బాలికలకు సానిటరీ ఫ్యాట్స్ అందజేయడం జరిగింది. రోటరీ క్లబ్ ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ డిస్ట్రిక్ 3150 అధ్యక్షులు మదురి గణేష్ మాట్లాడుతూ.. బాలికలకు రుతు క్రమం జీవన విధానంలో భాగమని ప్యాడ్స్ ప్లాస్టిక్‌తో కూడుకున్నవని కానీ ఇవి ప్లాస్టిక్ రహితంగా క్లాత్ తో తయారు చేసినవి కాగా 10 నుండి 15 నెల వరకు వాడుకోవచ్చని పరిశుభ్రత పాటిస్తూ.. భవిష్యత్తులో ఆరోగ్యం సమాజాన్ని నిర్మించాలని, రోటరీ క్లబ్ 1905 లో నలుగురితో స్థాపించబడి ఇప్పుడు 200 దేశాలలో విస్తరించి 40 వేల క్లబ్బులు 12 లక్షల మంది సభ్యులతో సొంత నిధులు వెచ్చించి పోలియో నిర్మూలనకు నడుం బిగించి 18వేల కోట్ల ఖర్చు చేసిందన్నారు. పేద పిల్లలకు పెద్దలకు వృద్ధులకు అనాథలకు రోటరీ క్లబ్ ఎల్లప్పుడు సంపూర్ణ సహకారంతో ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పొన్న హరినాథ్, బండారి కుమార్ స్వామి, బేతి అశోక్ బాబు, నాయిని అనిల్, కిరణ్, రవికంటి అశోక్, కార్పొరేటర్ దామోదర్ యాదవ్, బీజేపీ నాయకులు ఆడెపు వెంకటేష్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి ఇందిరా, కే వెంకటయ్య, ఆర్ మాధవి పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం



జనోదయ : మందమర్రి మార్చి 24:

పట్టణం లోని పాలచెట్టు పంచముఖి ఆలయంలో మాల ధారణ స్వాములు భక్తి శ్రద్ధలతో అష్టోత్తర శత హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. మంగళవారం ఆలయం లో నిర్వహించిన కార్యక్రమంలో హనుమాన్ స్వాములు భక్తులు హనుమాన్ చాలీసాను భక్తి శ్రద్ధలతో పఠించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్య మాట్లాడుతూ పవిత్ర భక్తితో స్వామిని వేడుకున్న కోరికలు తీరతాయని అన్నారు. ప్రతి సం ,, 800 మంది స్వాములు ఈ ఆలయంలో మాల దారణ చేస్తారన్నారు. ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ప్రజలందరూ హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల దారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన నిర్వహణకు ఏర్పాట్లు

-పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ. వి. శ్రీనివాస్ రావు



వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 24

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలు ఈ నెల 29న జరుగనున్నవి. ఏడు దశాబ్దాల పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సంఘం కమిటీ సభ్యులు సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు అధ్యక్షతన మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో సమావేశమై సమీక్షించారు. కార్యక్రమం కోసం కళాశాలలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల అక్షయ్ కుమార్, ఆనంద్ కుమార్, సతీష్ రెడ్డి, టీవీన్ స్వామి, ప్రకాష్, సుధాకర్ రావు, నరేందర్ రెడ్డి, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, జయశ్రీ, మహేందర్, సురేందర్, కుమార్, రాజ్ కుమార్, శశి, పూర్ణచందర్, సురేందర్ రెడ్డి, వివేక్ వర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మెల్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు



జనోదయ, మందమర్రి మార్చి 24:

పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సరీ, ఎల్కెజి, యుకెజి పూర్తి చేసి 1వ తరగతిలో అడుగు పెట్టనున్న చిన్నారులకు పట్టాలను (సర్టిఫికెట్లు) అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిషప్ జోసఫ్ తచ్చా పరంభత్, పాఠశాల ఫాదర్ రెక్స్ లు హాజరై మాట్లాడారు. కార్మెల్ అకాడమీలో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తూనే నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాఠ్యాంశాల బోధనే కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. కార్మెల్ అకాడమీలో విద్యనభ్య సించిన అనేక మంది విద్యార్థులు దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సిఎంఆర్ఎఫ్

-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ -



జనోదయ, మందమర్రి మార్చి 24:

ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం వరమని నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ కోరారు. పట్టణం లోని పలువురు లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో ఆయన లబ్దిదారు లకు అందచేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, ఆకారం రమేష్, నేరువట్ల శ్రీనివాస్, ఎండి జమీల్ మంద తిరుమల్, ఎర్ర రాజు, సట్ల సంతోష్, రాకం సంతోష్, మాయ తిరుపతి సుకూర్, జావిద్ ఖాన్, గజ్జెలి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# చికిత్స కోసం రూ.1.50 లక్షల ఎల్ఓసీ అందజేత

జనోదయ, మంథని:



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గానికి చెందిన బాధితుడికి ఆర్థిక సహాయం అందించారు. ముత్తారం మండలం ముత్తారం గ్రామానికి చెందిన గద్దం రవి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆయన కుటుంబం మంత్రి దృష్టికి విషయం తీసుకెళ్లింది. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1,50,000 ఎల్ఓసీ మంజూరు చేయించి, హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రి ప్రతినిధులకు అందజేశారు. చికిత్సకు ఆర్థిక సహాయం అందించడంతో గద్దం రవి కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సీసీ రోడ్ నిర్మాణం ప్రారంభం

**జనోదయ, మంథని:**
రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈ జి ఎస్) నిధులతో మంథని మండలం, ఎక్లాస్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నెల్లిపల్లె 10వ వార్డులో చల్ల పోచమల్లు ఇంటి నుండి జెట్టి పెద్ద కిష్టయ్య ఇంటి వరకు రోడ్ నిర్మాణాన్ని సర్పంచ్ బొద్దు రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అప్పల పర్వతాలు, ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి పెరవేన లింగయ్య యాదవ్, వార్డు సభ్యులు గంట ప్రశాంత్, పంచిక దేవేందర్, బండి లావణ్య శంకర్, రాదండి దేవి, రాజనర్సు, గువ్వల రాజశేఖర్, గుడిమల్ల తిరుపతి, తగరం రాణి రాజు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జంజర్ల శైలందర్, మాజీ ఎంపీటీసీ పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్, జడ్పీటీసీ అర్జున్, దండే ముత్తయ్య, మాజీ వార్డు సభ్యులు జెట్టి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# అక్రమ గ్యాస్ వినియోగంపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

**డివైఎఫ్ఐ ఆరోపణలు**



**జనోదయ, మంథని:**
మంథని మున్సిపాలిటీలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ఆరోపించారు. పట్టణంలోని పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు వాణిజ్య సిలిండర్లకు బదులుగా గృహ సిలిండర్లనే వినియోగిస్తున్నాయని ఆయన తెలిపారు. పెద్ద వ్యాపారులను వదిలి చిన్న హోటళ్లపై మాత్రమే తనిఖీలు నిర్వహిస్తూ అధికారాలు పాక్షికంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బస్టాండ్ సమీపంలోని కొన్ని హోటళ్లలో స్పష్టంగా గృహ గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరా ఆన్‌లైన్ వ్యవస్థలో ఉన్నప్పటికీ అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయని, దీనివల్ల సబ్సిడీ గ్యాస్ పేదలకు అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు వ్యాపారులు గ్యాస్ కొరత పేరుతో అధిక ధరలు వసూలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు నిష్పక్షపాతంగా అన్ని హోటళ్లు, దాబాలు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి అక్రమ గ్యాస్ వినియోగాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.

# పెద్దపల్లిలో వరల్డ్ టిబి డే ర్యాలీ నిర్వహణ

**జనోదయ, మంథని:**

క్షయవ్యాధి నివారణ దినోత్సవం (వరల్డ్ టిబి డే) సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అమర్చంద్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. అనంతరం క్షయవ్యాధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ "ఎస్ వి కేన్ ఎండ్ టిబి (మనమే టిబిని అంతం చేయగలం)" అనే థీమ్‌తో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. క్షయవ్యాధి మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే సూక్ష్మక్రిమి వల్ల వస్తుందని, దగ్గు, తుమ్ము ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందని వివరించారు. రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సాధారణ టిబి రోగులకు 6 నెలల పాటు ఉచిత చికిత్స అందిస్తామని, డ్రగ్ రెసిస్టెంట్ టిబి రోగులకు 1–2 సంవత్సరాలపాటు ప్రత్యేక చికిత్స అవసరమని తెలిపారు. జిల్లాలో నిర్వహించిన నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో వేలాది మందికి పరీక్షలు నిర్వహించి, టిబి రోగులను గుర్తించి ఉచిత చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అధికారులు, ఎన్జీవోలు, ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.



# గంగాపురిలో 'క్షయ' నివారణ ర్యాలీ



**జనోదయ, మంథని:**
ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురిలో ఏఎన్ఎం లలిత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ ప్రవంతి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గ్రామంలోని పురవీధుల గుండా నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల రమేశ్ తదితరులు పాల్గొని టీబీ నిర్మూలనకు సహకరించాలని కోరారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**జనోదయ, మందమర్రి మార్చి 24:**

బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపును పురస్కరించుకొని పట్టణంలోని బిఆర్ఎస్ నాయకులు ఛలో అసెంబ్లీకి వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపు నివ్వగా పట్టణంలోని బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ కు వెళ్లకుండా సోమవారం రాత్రి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అర్ధరాత్రి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ప్రజా ప్రభుత్వంలో ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చు అని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు, మాటలకే వరకే పరిమితం అయ్యాయని విమర్శించారు. అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించు కోలేదని వారు స్పష్టం చేశారు. అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరని వారు హితవు పలికారు. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించి ,420 హామీలు అమలు చేయాలని కోరారు. కాగా అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగల తిరుపతిరెడ్డి ,తోట సురేందర్, మాసు వెంకటేష్ , అఖిలేష్ పాండే, మొగరం శ్రీనివాస్, ఉప్పాల సత్యనారాయణలు ఉన్నారు.






# చే జారుతోంది

## వలసవాదులతో అసలైన కాంగ్రెస్ ఆగం

కనుమరుగవుతోన్న కాంగ్రెస్‌వాదం
వలసవాదానికే పెద్ద పీట
వేం నరేందర్ రెడ్డికి ఉన్న అర్హత ఏంటి?
ఆయన ఏ పార్టీ నుంచి వచ్చిండు?
రాజ్యసభ్యత్వం ఎందుకు?
జీవన్ రెడ్డికి లేని అర్హత ఏంటి?
45 యేండ్లు కాంగ్రెస్‌లో ఉండటమే పాపమా?
ఒక్క జీవన్ రెడ్డే కాదు..లక్షలాది మంది
నిఖార్సయిన నేతలు,కార్యకర్తలది ఇదే పరిస్థితి
కొంప ముంచనున్న ఫిరాయింపుల పర్వం
అధిష్టానం మేల్కోకపోతే ఆగమే
మళ్ళీ నేనే సీఎం అంటే ఎలా?
గెలుపు మంత్రం ఏదైనా రేవంత్‌లో ఉందా?
ఉంటే గడిచిన ఎన్నికల్లో మల్కాజిగిరి
పార్లమెంట్ పరిధిలో ఒక్కరు గెలవలేదెందుకు?

నిజమైన కాంగ్రెస్
వాదులు,నేతలకు
మొండిచేయి
ఫిరాయింపుదార్లకే పట్టం
రగిలిపోతున్న సొంత
పార్టీ నేతలు

- జీవన్ రెడ్డి దారెటో?
- నేడే కాంగ్రెస్‌కు రాం..రాం
- కారెక్కుడా? కమలాన్ని పట్టుడా?




**మంత్రివర్గంలో కొన్ని బెర్తులు ఖాళీగా ఉన్నాయి.ముఖ్యమైన కార్పొరేషన్ పదవులు ఖాళీగా ఉన్నాయి.అయినా జీవన్‌రెడ్డి వంటివారు గుర్తింపులో లేకుండా పోయారు.ఇదంతా ఒక్క జీవన్ రెడ్డికే పరిమితం కాదు. పార్టీకోసం వ్యయప్రయాసలకోర్చి పార్టీని అధికారంలోకి తీసుకరావడంలో కృషి చేసిన ఎందరో నేతలు,కార్యకర్తలు ఉన్నారు.అలాంటి వారందరిది ఇదే పరిస్థితి. పదవుల సంగతి ఎలా ఉన్నా నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే పదవులు,గౌరవం దక్కుతున్నాయని అసలైన కాంగ్రెస్ వాదులు రగిలిపోతున్నారు.అధికారం ఎక్కడ ఉంటే అటువైపు కండువాలు మార్చే నేతలకే ఈ ప్రభుత్వంలో కూడా పెద్దపీట వేస్తున్నారనే వాదం కాంగ్రెస్ నేతలు,కార్యకర్తల్లో బలంగా పోయింది.ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పార్టీకి దారుణ పరాభవం తప్పదనేది గత రాజకీయ పరిణామాలు చెబుతున్నాయి.**

కాంగ్రెస్ పార్టీలో విధేయతకే పట్టం కడతారు.పార్టీ జెండానే నమ్ముకున్నవారికి గెలుపోటముల సంగతి పక్కనపెట్టి వారికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారు. పదేపదే ఓటమి చెందినా పార్టీనే నమ్ముకున్నారని టికెట్లను కట్టబెడతారు.కాంగ్రెస్ జెండా ఎత్తినోళ్లు ఎన్ని అవాంతరాలెదురైనా కష్టనష్టాలకోర్చి రాజకీయాలు చేస్తూనే ఉంటారు.అంత పెద్ద తెలంగాణోద్యమం ఉధృతంగా నడిచిన వేళ ఎందరో పార్టీని వీడినా లక్షలాది కార్యకర్తలు, నేతలు కాంగ్రెస్ జెండా దించనేలేదు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా.. అనంతరం బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎన్ని కష్టనష్టాలు చవిచూసినా వారు ఎక్కడా అదరలేదు. కాంగ్రెస్ జెండా మీద అభిమానాన్ని చెక్కుచెదరనీయలేదు.ఈ విధానమే కాంగ్రెస్ బలం..బలహీనత. బలం అంటే పూర్తిగా మోడువారినా మళ్లీ చిగురించే గుణం కాంగ్రెస్‌ది.ఇక గెలుపు గుర్రాలను చూడకుండా విధేయత,కాంగ్రెస్ వాదులకే పెద్ద ఎత్తున పట్టం కట్టడం అనేది ఆ పార్టీ బలహీనత అంటారు. అయితే ఇదంతా గతమనే వాదనలు విన్పిస్తున్నాయి.అసలు ఇప్పుడు పార్టీలో కాంగ్రెస్ వాదమే లేదని ఉన్నదల్లా వలసవాదమే అనే విమర్శలు వస్తున్నాయి. పదేండ్ల బీఆర్ఎస్ పాలనా కాలంలో ప్రజాసమస్యల మీద నియోజకవర్గాల్లో గట్టిగా కొట్లాడిన నేతలకి తీరా టికెట్ల కేటాయింపు సమయంలో మొండిచేయే ఎదురైంది.అయినా వారు పార్టీ మీద అభిమానంతో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంతోషం అని పార్టీ పార్టీ టికెట్లను కేటాయించిన అభ్యర్థులు గెలుపులో సహకరించారు.అయితే కేసీఆర్ పదేండ్ల పాలన మీద వ్యతిరేకతతోనో లేక కాంగ్రెస్ మీద అభిమానంతోనే తెలంగాణలో గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించిన సంగతి తెల్సిందే.తెలంగాణలో సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరింది.కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన తర్వాత నిజమైన కాంగ్రెస్ నేతలకు నామినేటెడ్ పదవుల్లో న్యాయం జరుగుతుందని ఆశించారు.అయితే ఆ ఆశలు నెరవేరలేదు.ఇక డీసీసీ పదవుల్లోనైనా న్యాయం జరుగుతుందని ఆశించినవారికి మొండిచేయే ఎదురైంది. ప్రభుత్వాన్ని నడపడానికి సరియైన సంఖ్యా బలం ఉన్నా బీఆర్ఎస్ గుర్తు మీద గెలుపొందిన ఎమ్మెల్యేలకు పార్టీ కండువాలను కప్పి ఫిరాయింపులకు గేట్లు బార్లా తీయడంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ వాదం కనుమరుగై వలసవాదం మొదలయిందనే సంకేతాలు వెలువడ్డాయి. ఫిరాయింపులకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాడుతుంటే అందుకు భిన్నంగా రాష్ట్రంలో పరిస్థితి ఉండటం గమనార్హం.ఈ ఫిరాయింపుల నేతలతో నియోజకవర్గాల్లో పార్టీకి సుదీర్ఘ కాలంలో ఇబ్బంది ఉంటుందని పలువురు హెచ్చరించినా ఆ హెచ్చరికలు బేఖాతర్ చేయడంతో పార్టీలో ముసలం ఆనాడే మొదలయింది.దాని పర్యవసానమే ఇప్పుడు సీనియర్ నేత సుదీర్ఘకాలం కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న టి.జీవన్‌రెడ్డి ఎపిసోడ్.ఒక జీవన్‌రెడ్డి పార్టీని వీడినంత మాత్రాన ఇప్పటికిప్పుడు ప్రభుత్వానికి నష్టం ఏం ఉండకపోవచ్చు..కానీ దాని ప్రభావం మాత్రం వచ్చే ఎన్నికల్లో తప్పక ఉంటుంది.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండా సురేఖ,గడ్డం వివేక్,ఈటల రాజేందర్ వంటి నేతలను వదులుకుని నాడు కేసీఆర్ భారీ మూల్యమే చెల్లించుకున్నారు.ఇప్పుడు జీవన్‌రెడ్డితో మొదలయిన ఈ అసమ్మతి ఎవరితో ముగుస్తుందో తెలియదు.ఎన్నికలు దగ్గర పడే కొద్ది అసమ్మతి రాగాలు ఒక్కొక్కటిగా బయటపడుతూనే ఉంటాయి. సరిదిద్దుకునే అవకాశం కూడా ఉండదు.ఇదంతా రాజకీయాల్లో సహజ పరిణామమే.అయితే సరిదిద్దుకునే అవకాశం ఉన్నప్పుడు నిర్లక్ష్యం వహిస్తే అది భారీ మూల్యానికి కారణంగా మారుతుంది.ఇప్పుడు సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి విషయంలో పార్టీ సరిదిద్దుకునే అవకాశం ఉండే.తనకు సమస్య ఉన్నదని ఆయన పదేపదే హెచ్చరిస్తున్నా ఆయన గోడును పట్టించుకున్న దాఖలాలు లేవు.తీరా ఇప్పుడు సమస్య నెత్తిమీదకు వచ్చిన తర్వాత మంత్రులు, టీపీసీసీ చీఫ్‌లు, ఏఐసీసీ దూతలు ఎందరొచ్చినా ఫలితం శూన్యం.ఎందుకంటే ఇప్పటికే తాను పార్టీలో ఉండబోనని జీవన్‌రెడ్డి వంటి నేత ప్రకటించిన తర్వాత ఆయన నిర్ణయం ఎలా మార్చుకుంటారు? ఆయన నుంచి ఆ ప్రకటన రాకమునుపే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమిస్తే ప్రయోజనం ఉండేది.ఇక్కడ అలా జరగకుండా జీవన్‌రెడ్డి కన్నా ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైపే మొగ్గు చూపడం గమనార్హం.సుదీర్ఘ కాలం కాంగ్రెస్‌కి నాయకత్వం వహించిన నిఖార్సయిన కాంగ్రెస్ వాది జీవన్‌రెడ్డిని కాదని వలస వాదం బలం అనుకున్నారన్నది స్పష్టం. ఇక్కడ జీవన్ రెడ్డి ఇబ్బందిపడుతున్న అంశం తనకి పదవిలో న్యాయం చేయలేదన్నది అసలైన కారణం కావచ్చు.ఇదే కారణమైనప్పుడు మరి జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ న్యాయం ఎందుకు చేయలేకపోయింది? టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డికి సీఎం పదవి, సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చి న్యాయం చేసినప్పుడు తను శాసన మండలిలో నేతగా ఉన్నవిషయాన్ని మరచి తనకెందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు.ఈ ప్రశ్నలో న్యాయం ఉంది.పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయింది.ఈ రెండేండ్లలో జీవన్‌రెడ్డికి ఏదో రకంగా న్యాయం చేసి ఉండే అవకాశం లేకపోలేదు.అయితే ఈ న్యాయాలు,హామీలు ఏవీ పనికిరాకుండా పోయాయి.అంతెందుకు జీవన్‌రెడ్డి కన్నా ఇతర పార్టీ నుంచి వచ్చిన వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం ఏం త్యాగం చేశారని ఆయనని రాజ్యసభకు ఎంపిక చేశారు.ఇప్పటికే ఆయనకు సీఎం సలహాదారుగా కీలక పదవి ఉంది. అయినా ఆయనలో ఏం గొప్పతనం చూశారో ఏమో కానీ ఇంకో పదవి కట్టబెట్టారు. మంత్రివర్గంలో కొన్ని బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యమైన కార్పొరేషన్ పదవులు ఖాళీగా ఉన్నాయి.అయినా జీవన్‌రెడ్డి వంటివారు గుర్తింపులో లేకుండా పోయారు.ఇదంతా ఒక్క జీవన్ రెడ్డికే పరిమితం కాదు.పార్టీకోసం వ్యయప్రయాసలకోర్చి పార్టీని అధికారంలోకి తీసుకరావడంలో కృషి చేసిన ఎందరో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.అలాంటి వారందరిది ఇదే పరిస్థితి.పదవుల సంగతి ఎలా ఉన్నా నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే పదవులు,గౌరవం దక్కుతున్నాయని అసలైన కాంగ్రెస్ వాదులు రగిలిపోతున్నారు.అధికారం ఎక్కడ ఉంటే అటువైపు కండువాలు మార్చే నేతలకే ఈ ప్రభుత్వంలో కూడా పెద్దపీట వేస్తున్నారనే వాదం కాంగ్రెస్ నేతలు,కార్యకర్తల్లో బలంగా పోయింది.ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పార్టీకి దారుణ పరాభవం తప్పదనేది గత రాజకీయ పరిణామాలు చెబుతున్నాయి.

ఇప్పుడు కాంగ్రెస్ వాదం కనుమరుగై వలసవాదమే నడుస్తోందనే చర్చ జోరుగా ఉంది. అసెంబ్లీ సీట్ల కేటాయింపుల నుంచి మంత్రివర్గ కూర్పులో కూడా ఫిరాయింపుదార్లకే ప్రాధాన్యం ఇవ్వడం అనంతరం కార్పొరేషన్ పదవులతోపాటు ఇతర పదవుల పంపకంలో కూడా నిజమైన కాంగ్రెస్ వాదులకు అన్యాయం జరిగితే జీవన్ రెడ్డిలా పార్టీకి రాం రాం చెప్పేవారి పరంపర షురువు కావచ్చు.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సంగతి అటుంచితే స్వంత పార్టీ నేతలు,కార్యకర్తలే పార్టీని దారుణంగా ఓడించే సూచనలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.వచ్చే ఎన్నికల్లో గెలుపొందేది మేమే..నేనే మళ్లీ సీఎం అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రసంగాలు విడ్డూరంగా ఉన్నాయి. స్వంత పార్టీ నేతలు,కార్యకర్తలకు న్యాయం చేయలేనప్పుడు ఇక పార్టీ మళ్ళీ అధికారంలోకి ఎలా వస్తుందో ఆయనకే తెలియాలి.లాబీయింగ్‌లతో పదవులు, పనులు అవుతాయి కావచ్చు కానీ కార్యకర్తలు, నేతల బలం లేకపోతే ఏ రాజకీయ పార్టీ గెలవడం అసాధ్యం.అయినా సీఎం రేవంత్ పదేపదే తొక్కుకుంటూ వచ్చా..మళ్ళీ బరాబర్ తొక్కుతా నేనే సీఎం..మీరెట్లా గెలుస్తారా? చూస్తా? ఎవరడ్డొస్తారో చూస్తా? ఇదే నా సవాల్ అంటూ అసెంబ్లీ సాక్షిగా మితిమీరిన అతి విశ్వాసంగా మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది.అసలు గడిచిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ని రేవంత్ వల్లే అధికారంలోకి వచ్చిందని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారా? ఆ ఎన్నికల్లో ఆయన ఏదైనా గెలుపు మంత్రం వాడారా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ మంత్రం తన దగ్గర ఉంది కాబట్టే వచ్చే ఎన్నికల్లో మీరెట్లా గెలుస్తారో చూస్తా? ఎవరడ్డొస్తారో చూస్తా? అంటూ కోట్లాది ఓటర్ల అభిప్రాయాన్ని తనే మార్చగలననే విశ్వాసాన్ని చూపిస్తున్నారని అనుకోవచ్చు. వాస్తవానికి సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ..చేతలు తక్కువ అనే అభిప్రాయం ఉంది.గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎవరు అధ్యక్షులుగా ఉన్నా అధికారం దక్కేది.పదేండ్ల కేసీఆర్ స్వీయ తప్పిదాల పాలనతో పాటు కాంగ్రెస్‌లో స్వంతంగా గెలవగలిగే అభ్యర్థులు ఉండటం కలిసొచ్చింది.నిజానికి అప్పటి మల్కాజిగిరి ఎంపీగా ఉన్న రేవంత్‌రెడ్డి తన పార్లమెంట్ పరిధిలో ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు.మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం వివేక్ ,కొండా సురేఖ,కోమటిరెడ్డి బ్రదర్స్ వంటి నేతల గెలుపు రేవంత్ వల్లే సాధ్యమైందని చెప్పడం సత్యదూరమే అవుతుంది.గెలుపు మంత్రమే తన దగ్గర ఉన్నప్పుడు కామారెడ్డిలో రేవంత్ ఒక సాధారణ నేత చేతిలో ఎలా పరాజయంపాలయ్యారనే ప్రశ్నకు సమాధానం దొరకుతుందా? మరి ఇవన్నీ మరచి నేనే సీఎం..ఎవరు అడ్డొస్తారా చూస్తా? అంటూ విపరీత వ్యాఖ్యలు చేయడం అతి విశ్వాసమే అవుతుంది తప్ప రాజకీయ పరిణితి కానే కాదు.గెలుపోటముల సంగతి ప్రజలు నిర్ణయిస్తారు.వారికి పాలన పట్ల విశ్వాసం ఏర్పడితే తమ ప్రజాప్రతినిధులు చక్కగా పాలన చేస్తే మళ్లీ పట్టం కడుతారు..అంతే తప్ప సీఎం ప్రసంగాలు ..సవాళ్లతో కార్యం పూర్తి కాదు.ముందుగా పక్క పార్టీల సంగతి తర్వాత స్వంత పార్టీని చక్కదిద్దుకోవాలి? పార్టీలో తన నాయకత్వంపై కార్యకర్తలు, నేతల ఏం అనుకుంటున్నారు? విశ్వాసంగా ఉన్నారా? లేదా? అనే అభిప్రాయాన్ని నిఖార్సుగా తీసుకోవాలి.నిజమైన కార్యకర్తలు,నేతలకు పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చి వారిని గౌరవించి వారి భవిష్యత్‌కు భరోసా ఇవ్వాలి.ఆ నమ్మకాన్ని రేవంత్ రెడ్డి నిరూపించుకోవాలి.అదే మళ్ళీ గెలుపునకు దగ్గర దారి.అంతకు మించి ఎన్ని సవాళ్లు..తొడలు కొట్టడాలు చేసినా నిరుపయోగం.సీనియర్ నేత జీవన్ రెడ్డి ఎలాగూ చేజారిపోయారు.ఇలాంటి పరిస్థితే ఇంకెక్కడైనా ఉందో చూసుకోవాలి.సొంత ఇంటిని ముందు చక్కదిద్దుకోవాలి.అదే గెలుపునకు మంత్రం.అది మరచి ఎన్ని విన్యాసాలు చేసినా అది ఉట్టి చేత్తో యుద్ధానికి దిగడమే అవుతుంది.మరి సీఎం రేవంత్ రెడ్డితోపాటు పార్టీ అధిష్టానం పార్టీలో,ప్రభుత్వంలో ఏం జరుగుతుందో తెల్సుకోగలగాలి.చేతికి సరైన వైద్యం చేయాలి.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే న్యాయం జరుగుతుందనే భరోసా ఇవ్వగలగాలి.అప్పుడే కొత్త సభ్యత్వాలు,క్యాడర్ పెరుగుతంది..మరి ఆ దిశగా అడుగులుపడతాయో లేదో చూడాలి.


.......................

**మానసాని కృష్ణా రెడ్డి**
9618616110
8074124190

## విద్యుత్ బస్సుల అంశంపై ధర్నా

**జనోదయ, మంథని:**

మంథని డిపో వద్ద సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ బస్సుల అంశంపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సుల సబ్సిడీలు ప్రైవేట్ కంపెనీలకే పరిమితం చేయడం వల్ల ఆర్టీసీకి నష్టం జరుగుతోందని అన్నారు. బస్సులను ఆర్టీసీ యాజమాన్యమే కొనుగోలు చేసేలా చట్టంలో మార్పులు చేయాలని




కోరారు.పీఎంఈ సబ్సిడీని రిట్రోఫిట్ బ స్సులకు వర్తింపజేయాలని, పెండింగ్ పే స్కేల్స్ అమలు చేసి కార్మికుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. నాయకులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో డ్రైవింగ్‌పై పోలీసుల చర్యలు

**జనోదయ : చెన్నూరు ఆర్సీ**

మంచిర్యాల జోన్ బీమారం ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో రాత్రివేళల్లో నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో బీమారం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రాత్రివేళల్లో పహారా నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిద్రమత్తులో డ్రైవిం గ్ చేస్తున్న డ్రైవర్లను గుర్తించి, వారికి తక్షణమే విశ్రాంతి కల్పించే చర్యలు తీసుకుంటున్నారు. డ్రైవర్లకు ముఖం కడగించి,టీ



తాగించడంతో పాటు కొంతసమయం వారితో మాట్లాడి నిద్రమత్తు తగ్గేలా చేసి, అనంతరం మాత్రమే ప్రయాణం కొనసాగించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పి స్తూ,అలసటగా ఉన్నప్పుడు వాహనం నడప కూడదని, అవసరమైతే విరామం తీసుకోవాలని సూచిస్తున్నారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి,రాత్రి సమయంలో జాగ్రత్తగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు.

## మురుగునీరు పారేది...

# డ్రైనేజీలో కాదు 'రోడ్లపైనే'

**-పద్మా నగర్ రోడ్ నం 2 వద్ద నిత్యం రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు**

**-అధికారుల నిర్లక్ష్యపు వైఖరే ప్రధాన కారణం**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 24**

గ్రేటర్ వరంగల్ నగరంలో వివిధ డివిజన్ల లోని డ్రైనేజీలలో చెత్త పేరుకుపోయి రోడ్లపైకి మురుగు నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాశిబుగ్గ శివారులోని పద్మనగర్ 2 ఆర్చి వద్ద ఉన్న డ్రైనేజీ శుభ్రం చేయకపోవడంతో కొన్ని రోజులుగా రోడ్డుపైకి మురుగు చేరడంతో వాహనదారులు స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నోసార్లు స్థానిక కార్పొరేటర్ కు డ్రైనేజీ సమస్య తెలియజేసినా గానీ ఏ మాత్రం స్పందించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని డివిజన్‌లలో డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో రోడ్లపైకి మురుగునీరు వస్తుందని, ఇలాంటి సమస్యల పై అధికారులకు ఫిర్యాదు చేస్తున్న గాని శాశ్వత పరిష్కారం కావడంలేదని, ఇప్పటికైనా నగర మునిసిపల్ కమిషనర్ నగరంలోని డ్రైనేజీల సమస్యలు పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని నగర ప్రజలు కోరుతున్నారు.



# క్షయ వ్యాధిని గుర్తించడం ద్వారా అరికట్టడం సులువు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జనోదయ, మందమర్రి మార్చి 24:**

క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే సులువుగా అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం టి బి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అందుగులపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ నాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చన్నారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, తెమడ పరీక్ష, ఎక్స్ రే తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని గుర్తించవచ్చని, సరైన సమయంలో చికిత్స అందించడం ద్వార పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. క్షయ ప్రభావిత ప్రాంతాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపం, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను గుర్తించడం ద్వారా క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, ప్రజలు సొంత ఆలోచనతో మందులు వినియోగించ కూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని కోరారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పని సరిగా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు కీలు ఫౌండేషన్ ద్వారా డా. రాజ్ కిరణ్ సంస్థ ద్వారా న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగిందని, ఈ కిట్లు వినియోగించడం ద్వారా వ్యాధిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిశ్చయ భూషణ్ యోజన క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు పోషణ భత్యం చికిత్స కాలం వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గిన, తుమ్మిన క్షయ క్రిములు బయటకు వస్తాయని, మాస్క్ ధరించినట్లయితే నియంత్రించవచ్చని, సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు ఉన్న ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 759 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని, పోషకాహారం కోసం డిబిటి ద్వారా 150 మంది రోగులకు 6 వేల రూపాయల చొప్పున పోషకాహారం కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలలో వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సమయానికి మందులు అందించడం జరుగుతుందని, జిల్లాలోని రోగులకు పోషకాహారం అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధి రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

### పొన్నారంలో...

మండలం లోని పొన్నారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్‌తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించి నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా వివరించాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవి అయినందున సకాలంలో నీటిని అందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, వైద్యాధికారులు డా. అరుణ శ్రీ, డా. రమేష్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సి పి ఓ లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






### కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి

# వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలి

**ఏఐఎస్ఎఫ్ కేయూ కౌన్సిల్ డిమాండ్**

**ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

**జనోదయ,హనుమకొండ, మార్చి 24:**




రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, ముఖ్యంగా కాకతీయ యూనివర్సిటీ వంటి ప్రాచీన భావ సంఘర్షణ కేంద్ర అయినటువంటి ప్రభుత్వ విద్యాసంస్థ నిర్లక్ష్యంతో అభివృద్ధి లేక వెనుకబడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి వినయ్,, కేయూ కార్యదర్శి బొజ్జ జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేవలం నలభై కోట్ల రూపాయలు కేటాయించడం పూర్తిగా తగినది కాదని, కనీసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి వినయ్ యూనివర్సిటీ కార్యదర్శి బొజ్జ జ్యోతి మాట్లాడుతూ విద్యా రంగం దేశ భవిష్యత్తును నిర్మించే కీలక విభాగ మని, అలాంటి రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30% నిధులు కేటా యించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యకు సరైన ప్రాధాన్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. యూనివర్సిటీల్లో అనేక టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని, వెంటనే ఆ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, యూనివర్సిటీలో ప్రజాస్వామ్య వాతావరణం పునరుద్ధరించడానికి విద్యార్థి సంఘాల ఎన్నికలను వెంటనే నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమస్యలపై ప్రభుత్వ దృష్టిని పెట్టకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనివర్సిటీలను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే సమాజంలో సమానత్వం, న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఉన్నత విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించి, యూనివర్సిటీల అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు హనుమకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జక్కుల భాను ప్రసాద్, కాకతీయ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కొమ్ము సాయి, వైస్ ప్రెసిడెంట్ బండి లావణ్య, సహాయ కార్యదర్శి చిప్పలపల్లి వంశీ కుమార్ , శరత్, నవీన్, భరత్, సాయికృష్ణ, నాగరాజు, నీరజ,సాయి వరుణ్ పాల్గొన్నారు.

### రిటైర్డ్ సింగరేణి కార్మికులకు

## రూ.10,000 పెన్షన్ అమలు చేయాలి

-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ-



**జనోదయ, మందమర్రి మార్చి 24:**

సింగరేణిలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కార్మికులకు నెలకు కనీస పెన్షన్ రూ. 10 వేలు అమలు చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డి మాండ్ చేశారు. కార్మికుల సంక్షేమంపై మంగళవారం లోక్ సభలో ప్రత్యేకంగా స్పందించారు. సంవత్సరాల పాటు గనుల్లో కష్టపడి పనిచేసిన కార్మికులకు రిటైర్మెంట్ అనంతరం గౌరవ ప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆ యన స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులు తమ జీవితాన్ని గనుల్లో కష్టపడి దేశానికి అంకితం చేశారని అలాంటి వారికి రిటైర్మెంట్ తర్వాత కనీస భద్రత కూడా లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రూ.10,000 నెలకు పెన్షన్ ఇవ్వడం వారి హక్కు అని సభలో నినదించారు. ఈ విషయంపై పలుమార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన ప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వాలని ఆయన కోరారు. రిటైర్డ్ సింగరేణి కార్మికుల న్యా యమైన డిమాండ్‌ను వెంటనే అమలు చేయాలని లేకుంటే వారి హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

**బొట్ల చక్రపాణి**



**జనోదయ, పరకాల, మార్చి 24:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను తక్షణమే ఈ పార్లమెంటు సమావేశాలలో రద్దు చేయాలని, అంతవరకు కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కోశాధికారి బొట్లచక్రపాణి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పరకాలలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ... కార్మికులకు కష్టజీవులకు మోడీ వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆయన మండి పడ్డారు. అందులో భాగంగానే ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి యజమానులకు కార్మికులను కట్టు బానిసల్లాగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వి బి జి రాంజీ బిల్లు తీసుకువచ్చి పేదలకు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కూలీల పొట్ట కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ సంస్కరణ బిల్లు తీసుకురావడం ఫలితంగా ప్రజలందరి మీద అధిక భారం పడుతుందని ఆందోళన పడ్డారు. సమస్యల పరిష్కారానికై మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ధర్నాలో హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు బోచ్చు ఆదాం, బొచ్చు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**వరంగల్ కలెక్టర్ ఆఫీస్ ముట్టడి**

**భారీగా తరలిన ఆశా వర్కర్లు**

**జనోదయ, హనుమకొండ, మార్చి 24:**




ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 15 రోజుల నుండి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కాలువల లలిత ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి భారీ ప్రదర్శన నిర్వహించి వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాకు మద్దతుగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కూర్చున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 18 వేల కనీస వేతనం ఇస్తామని ,ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా.. ఆ దిశగా చర్యలు లేవని మండిపడ్డారు. మొన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఆశా వర్కర్లకు ఒక రూపాయి కేటాయించకుండా 18 వేల రూపాయల వేతనం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. రెండు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆశాలకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

